కొమ్మాలలో చోరీ

గీసుగొండ, డిసెంబర్ 13: మండలంలోని కొమ్మాలకు చెందిన బోగి రాజమ్మ– నర్సయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. నల్లా నీళ్లు రాకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం రాజమ్మ ఇంటికి తాళం వేయకుండానే పక్కంటి వాళ్ల ఇంటికి బట్టలు ఉతుక్కునేందుకు వెళ్లింది. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాలోని తులం బంగారం, గొట్టాల గొలుసు, 30 తులాల వెండి పట్టగొలుసులు, కడియాలను ఎత్తుకెళ్లారు. ఇంటికి వెళ్లి చూసిన ఆమె కన్నీటి పర్యంతమైంది. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాజమ్మ తెలిపింది.

గీత కార్మికుడికి గాయాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 13: తాటిచెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికుడికి గాయాలైన ఘటన సూరిపల్లిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు పూజారి కట్టయ్య తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన కట్టయ్యను తోటి కార్మికులు నర్సంపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెక్కొండ/చెన్నారావుపేట, డిసెంబర్ 13: నెక్కొండలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఆపరేషన్ ఏఈ చిరంజీవి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే, చెన్నారావుపేట మండలవ్యాప్తంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ జోగానంద్ తెలిపారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
I.A.No. 333/2024
in
O.S.NO. 58/2023
Between:
V.Sudhakar Reddy & Others
...Petitioners/Plaintiffs
And
A.Prabhakar Reddy & Others
...Respondents/Defendent
NOTICE
1. Suram Laxmi, W/o. Venkat Reddy, Age: 65, Occ: Housewife.
2. Suram Malla Reddy, S/o. Venkat Reddy, Age: 45, Occ: Agril.
3. Suram @ Godishala Nagarani, W/o. G.Thirupathi, Age: 47, Occ: Household. All are R/o. Devannapet (V), Mo: Hasanparthy, Dist.: Hanumakonda.

You here by call up to appear before the Hon'ble Court on 30-12-2024 at 10.30 A.M. personally or through Advocate.
The above IA is filed for adding Lrs of Plaintiff No. 4 (Suram Venkat Reddy) by transposing as Def.No. 6 to 8 in the suit.
in case of failure to appear on the schedule Date the matter will decided in your absence. Hence, your appearance is must before the Hon'ble Court.
(By the Order of the Hon'ble Court)
Sd/- PEDDI SATHISH KUMAR, Advocate
H.No. 6-3-158 & 159, Brahmanwada, Hanumakonda, Warangal, Dist., **Cell: 9849433307.**
Dt: 13/12/2024

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
I.A.No. 527/2024
in
O.S.NO. 58/2023
Between:
V.Sudhakar Reddy & Others
...Petitioners/Plaintiffs
And
A.Prabhakar Reddy & Others
...Respondents/Defs.
NOTICE
1. Ayyala @ Suram Thirupathi, W/o. Suram Bapi Reddy, D/o. A.Prathap Reddy, Age: 42, Occ: Agril., R/o. Devannapet (V), Mo: Hasanparthy, Dist.: Hanumakonda.
2. Ayyala @ Alluri Rajamma, W/o. Alluri Narsimha Reddy, D/o. A.Narayana, Age: 60, Occ: Household, R/o. Elukurthy (V), Mo: Geesugonda, Dist.: Warangal.

You here by calls upon to appear before the Hon'ble Court on 30-12-2024 at 10.30 A.M. before Hon'ble Court personally or through your Advocate.
The above IA is filed U/o. 22.R4 c.p.c. for bring the Lrs of Defendent No. 2 and D3 as Defendent No. 9 & 10. If you not appear on the Court as per schedule, the matter will decided in your absence. Hence, this notice.
By the Order of the Hon'ble Court
Sd/- PEDDI SATHISH KUMAR, Advocate
H.No. 6-3-158 & 159, Brahmanwada, Hanumakonda, Warangal, Dist., **Cell: 9849433307.**
Dt: 13/12/2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

సమష్టిగా అభివృద్ధి చేద్దాం

- మహిళలకు కుట్టుశిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలి
- డెయిరీ ఫామ్‌ల ఏర్పాటుకు కృషి చేయాలి
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- వరంగల్, హనుమకొండ కలెక్టర్లతో సమీక్ష

ఖిలావరంగల్, డిసెంబర్ 13: పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఆయన పరకాల అభివృద్ధిపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్యతో కలిసి సమీక్షించారు. జిల్లాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరకాల నియోజకవర్గంలో సోలార్ పవర్ ప్లాంట్, డెయిరీ ఫామ్‌లు ఏర్పాటు చేయాలన్నారు అలాగే, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో మహిళలకు కుట్టుశిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను కోరారు. ప్రతి మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. అలాగే, ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందించేందుకు డెయిరీ ఫామ్‌లు ఏర్పాటు చేసి మహిళలకు అప్పగించాలన్నారు. ఊకల్, సంగెం, కాపులకనపర్తి సొసైటీ సభ్యులు ములుకనూరు డెయిరీని సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు 20 వేల మంది మహిళలు ములుకనూరు డెయిరీ ఫామ్‌ను విజయవంతంగా నడిపిస్తూ రోజుకు 70 వేల లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తున్నారని గుర్తుచేశారు. అదే తరహాలో పరకాల నియోజకవర్గంలోని మహిళలను సమాయత్తం చేయాలని కోరారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో మండలాల వారీగా 500 మందిని ఎంపిక చేసి, నివేదికను త్వరగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు డెయిరీ ఫామ్‌లు ఉపయోగపడుతాయన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వరంగల్, హనుమకొండ డీఆర్డీవోలు కౌసల్యాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మైనింగ్ నివేదికలు అందజేయాలి

జిల్లాలో అనుమతులతోపాటు మూసివేసిన మైనింగ్‌ల నివేదికలను అందజేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌పై ఆమె సమీక్షించారు. మైనింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాలో మైనింగ్ వివరాలను పంపించాలన్నారు. అలాగే, శనివారం గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో జరుగనున్న ప్రత్యేక కార్యక్రమానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల కోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. సమీక్షలో మైన్స్ ఏడీ రవిశంకర్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధ్యక్షతన ఇందిరమ్మ నోడల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి, పరకాల, నర్సంపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, జూం మీటింగ్ ద్వారా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి మంత్రి సురేఖ హైదరాబాద్ నుంచి మాట్లాడారు. 400 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలను నాలుగు విడుదల్లో అందజేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,33,332 మంది మహిళలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. మొత్తం 393 ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. దారిద్యరేఖకు దిగువ ఉన్న పుడ్ సెక్యూరిటీ కార్డు ఉండి అద్దెకుటున్న, గుడిసెలో ఉంటున్న, పాత ఇంటిలో ఉంటున్న లేదా ఒంటరి మహిళలకు మొదటి దశలో ప్రాధాన్యం ఉంటుందన్నారు. సమీక్షలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిత, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

నర్సంపేట, డిసెంబర్ 13: నర్సంపేట ఆర్టీసీ డిపో నుంచి తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి తెలిపారు. ఈ నెల 20న సాయంత్రం నర్సంపేట బస్టాండ్ నుంచి బస్సు బయల్దేరి 23న అరుణాచలానికి చేరుకుంటుందన్నారు. 36 సీట్లు గల సూపర్‌లగ్జరీ బస్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీచుపల్లి హనుమాన్ టెంపుల్, జోగులాంబ అమ్మవారి టెంపుల్, కాణిపాకం వినాయక టెంపుల్, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదక్షణ దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం ఉంటుందన్నారు. నర్సంపేట డివిజన్‌లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9959226052, 8919313229, 9989038476 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టొద్దు

గీసుగొండ, డిసెంబర్ 13: చెరువు శిఖ భూములు, ఎఫ్‌టీఎల్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని, చేపల చెరువులను తవ్వుకోవచ్చని కలెక్టర్ సత్యశారద అన్నారు. వంచనగిరికి చెందిన రైతు చేపల చెరువు తవ్వుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాడు. కలెక్టర్ శుక్రవారం ఇరిగేషన్, మత్స్యశాఖ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి గ్రామంలోని నాసం చెరువును పరిశీలించారు. జీవో నంబర్ 168 ప్రకారం చేపల చెరువు, గార్డెనింగ్ కోసం అనుమతులు ఇవ్వాలని, అధికారులు పక్కగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ రియాజుద్దీన్, మత్స్య శాఖ ఏడీ నాగమణి, ఏవో హరిప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

నల్లబెల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం

కేజీబీవీలో విద్యబోధన బంద్!

నల్లబెల్లి, డిసెంబర్ 13: సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు పెన్‌డౌన్ ప్రకటించడంతో మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఎనిమిది రోజులుగా విద్యాబోధన నిలిచిపోయింది. విద్యార్థుల భద్రత కోసం పాఠశాలలో ఇద్దరు, కళాశాలలో ఒక ఉపాధ్యాయురాలు కలిపి మొత్తం ముగ్గురు మాత్రమే తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం కేజీబీవీలో 214 మంది విద్యార్థులు, కళాశాలలో 79 మంది విద్యనభ్యసిస్తున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు 57 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో తమ పిల్లల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

ఎన్‌హెచ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

ఖానాపురం, డిసెంబర్ 13: వేపచెట్టుతండా నుంచి భూపతిపేట వరకు కొన్నేళ్లుగా నిలిచిపోయిన జాతీయ రహదారి 365 పనులను త్వరగా పూర్తి చేయాలని ఎన్‌హెచ్ ఈఈ మనోహర్ అన్నారు. వేపచెట్టుతండాలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులు నిర్మాణ పనులను కొది రోజులుగా అడ్డుకుంటున్నారు. దీంతో మనోహర్ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం వేపచెట్టుతండాకు వచ్చి రైతులతో మాట్లాడారు. రైతులు ఎంత భూమి కోల్పోతే అంత భూమిని ఆర్‌అండ్‌బీ రోడ్డులో కేటాయిస్తామన్నారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో ఆంజనేయస్వామి గుడిని తొలగించాల్సి వస్తుండడంతో మరోచోట నిర్మాణానికి రూ. 2 లక్షలు మంజూరు చేస్తామన్నారు. దేవాదాయ శాఖ నుంచి మరికొన్ని నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో తండవాసులు అంగీకరించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ డీఈ, నాయకులు రవీందర్‌రావు, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

నర్సంపేట, డిసెంబర్ 13: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ హెల్ప్‌లైన్ మెంబర్ మౌనిక సూచించారు. పట్టణంలోని ద్వారకపేట ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు శుక్రవారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన సదస్సు నిర్వహించారు. నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, బాల్య వివాహాలను రూపుమాపాలన్నారు. ఆపదలో ఉన్న విద్యార్థినులు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను వినియోగించుకోవాలని సూచించారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితుల వినతి

సంగెం, డిసెంబర్ 13: మండలంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ బాధితులు శుక్రవారం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ విలువ కంటే మూడు రేట్లు అధికంగా ధర చెల్లించాలన్నారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు సోల మహేందర్, సంపత్‌కుమార్, సత్తయ్య, రాజమణి, రాధిక, కనకయ్య, చేరాలు, వెంకన్న, మహేందర్ పాల్గొన్నారు.

ఒకటో వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభం

నర్సంపేట, డిసెంబర్ 13: పట్టణంలోని ఒకటో వార్డులో శుక్రవారం పలు అభివృద్ధి పనులను కౌన్సిలర్ దేవోజు తిరుమల–సదానందం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. గుంటి సంజీవ ఇంటి నుంచి లావుడ్యా విజయ ఇంటి వరకు, గద్దె కనకయ్య ఇంటి నుంచి నంది ఉపేందర్ ఇంటి వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి 1వ వార్డు అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ. 1.60 కోట్లు మంజూరు చేయించారన్నారు.

'స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి'

నర్సంపేట, డిసెంబర్ 13: స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో సంఘం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చంద్రన్న, పాణి ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ(327) నూతన కార్యవర్గాలు

హనుమకొండ, డిసెంబర్ 13: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ–327) వరంగల్ జిల్లా, నర్సంపేట డివిజన్ నూతన కార్యవర్గాలను శుక్రవారం హనుమకొండలో అధ్యక్షుడు పి.మహేందర్‌రెడ్డి అధ్యక్షతన సెక్రటరీ జనరల్ ఈ శ్రీధర్ సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గుండా శ్రీనివాస్, సెక్రటరీగా మచ్చిక బుచ్చయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నీలారపు శ్రీనివాస్, శైలేశ్‌కుమార్, ట్రెజరర్‌గా పంచగిరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌గా జి.రోహిత, ఆర్.హేమంత్‌కుమార్, సీహెచ్.భద్రయ్య, అడిషనల్ సెక్రటరీగా ఎండీ ఖాజాబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాఘవేందర్, ఆర్.సౌమ్య, జాయింట్ సెక్రటరీగా జి.స్వరూప, పి.రోజా, పి.సౌమ్య, మహిళా ప్రతినిధిగా ఆర్.స్వప్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడిగా ఎండీ సలీంపాషా, కార్యదర్శిగా ఎస్.రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.రంగనాథ్, ట్రెజరర్‌గా ఎల్.నరేశ్, వైస్ ప్రెసిడెంట్లుగా బి.నాగరాజ్, ఎ.నాగరాజ్, ఎండీ రజాక్, జాయింట్ సెక్రటరీగా వి.కుమారస్వామి ఎన్నికయ్యారు.

నక్కలపల్లిలో ఊక లారీల అడ్డగింత

కరీమాబాద్, డిసెంబర్ 13: వరంగల్ నక్కలపల్లి నుంచి ఇతర ప్రాంతాలకు ఊకను తరలిస్తున్న లారీలను శుక్రవారం పలువురు అడ్డుకున్నారు. దీంతో లారీ డ్రైవర్లు వెంటనే డయల్ 100కు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను అక్కడ నుంచి పంపించినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళ్తే.. నక్కలపల్లిలో పలు రైస్ మిల్లులు ఉన్నాయి. అందులోని ఊకను స్థానికులు ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఇటీవలి నుంచి కొందరు తక్కువ ధరకే ఊకను ఇతర ప్రాంతాల నుంచి తరలిస్తున్నారని, దీంతో తాము ఉపాధి కోల్పోతున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఇరువర్గాల పంచాయితీ పోలీస్‌స్టేషన్‌కు చేరింది.

'ప్రణాళికలు రూపొందించుకోవాలి'

గిర్మాజీపేట, డిసెంబర్ 13: వచ్చే ఇంటర్ ప్రాక్టికల్, వార్షిక పరీక్షలకు ఎగ్జామ్స్ సెంటర్లు కలిగిన కళాశాలల ప్రిన్సిపాళ్లు పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు, ప్రణాళికలు రూపొందించుకోవాలని డీఐఈవో శ్రీధర్‌సుమన్ ఆదేశించారు. శుక్రవారం ఆయన వార్షిక పరీక్షా కేంద్రాలు కలిగిన మండిబజార్‌లోని ఎస్ఆర్, పోచమ్మ మైదాన్‌లోని శ్రీమేధ ప్రైవేట్ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లకు తగిన సూచనలు, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సందీప్, కొలంబో పాల్గొన్నారు.

తండాకు చేరిన ఆర్మీ జవాన్ మృతదేహం

ఖానాపురం, డిసెంబర్ 13: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ గుగులోత్ రమేశ్ మృతదేహం శుక్రవారం రాత్రి కోమటిపల్లితండాకు చేరింది. బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ నినాదాల మధ్య గూడూరు నుంచి మృతదేహాన్ని ర్యాలీగా కోమటిపల్లితండాకు తీసుకొచ్చారు. గూడూరులో వివిధ పార్టీల నాయకులు, యువకులు రమేశ్‌కు నివాళులర్పించారు. అధికార లాంచనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

'డీఈవో పదవి నుంచి తొలగించాలి'

గిర్మాజీపేట, డిసెంబర్ 13: బీఈడీ అర్హత లేని జ్ఞానేశ్వర్‌ను డీఈవో పదవి నుంచి తొలగించాలని తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో కార్యాలయం ఎదుట ప్లకార్డులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ మాట్లాడుతూ అర్హత లేని వారికి డీఈవో పదవి కట్టబెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెసిడెంట్ నాగారం మణితేజ, సెక్రటరీ సాంబరాజు, ఇటుకాల బన్నీ, కానుగంటి కుమార్, బొందుగుల సంతోష్, సన్ని, శ్రీకాంత్, సందీప్, రాకేశ్, అఖిల్, మనోజ్, రోహిత్, కార్తీక్, సాయికుమార్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మోడల్ స్కూల్ టీచర్లు

సమస్యలు పరిష్కరించాలని నిరసన

పర్వతగిరి, డిసెంబర్ 13: దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం మోడల్ స్కూల్ టీచర్లు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు, నోషనల్ సర్వీస్ సాధన, పీజీటీలకు జూనియర్ లెక్చరర్ ఆఫ్ గ్రేడేషన్, కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీ శ్రీదేవి, ఉపాధ్యాయులు భవానీ, శ్రీశైలం, సుమన్, రాజప్రభు, కల్యాణ్‌కుమార్, నరసింహారెడ్డి, నాగమణి, శార్వాణి, రాజేశ్వరి, సతీశ్‌కుమార్, భాస్కర్, కల్పన, సునీత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి

ప్రైవేట్ టీచర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేట, డిసెంబర్ 13: ద్వారకపేటలో ప్రైవేటు ఉపాధ్యాయుడి కుటుంబానికి సిద్ధార్థ గురుకుల విద్యాలయ ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. ద్వారకపేటకు చెందిన ప్రైవేట్ టీచర్ జక్కుల జగదీశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, శుక్రవారం సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రూ. 36 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా 2012–13 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ. 11,500 అందజేశారు.

శంకుస్థాపన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ కార్యాలయానికి శంకుస్థాపన

రాయపర్తి, డిసెంబర్ 13: మండలకేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం పార్టీ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి శ్రేణులు ఆకుల సురేందర్‌రావు, గారె నర్సయ్య, నయీం, పోగుల కొండ వేణు, ముద్రబోయిన సుధాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులను ప్రారంభించారు. అనతి కాలంలోనే పార్టీ కార్యాలయ భవనాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామన్నారు.

మోకుదెబ్బ మండల కమిటీ ఏకగ్రీవం

నల్లబెల్లి, డిసెంబర్ 13: మోకుదెబ్బ మండల కమిటీని శుక్రవారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడిపల్లి రాజుగౌడ్, గౌరవాధ్యక్షుడిగా కోటగిరి నారాయణ, ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల కోటిగౌడ్, కోశాధికారిగా ముత్యాల కుమార్, కార్యవర్గ సభ్యులుగా నాగపురి సాగర్ ఎన్నికయ్యారు.

గుప్త నిధుల తవ్వకాలపై ఆరా

రాయపర్తి, డిసెంబర్ 13: వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, మహాశివాలయం సమీపంలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వాకాలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్‌బీ, ఇంటెలీజెన్స్ అధికారులు శుక్రవారం ఆలయాల వద్ద ఆరా తీశారు. శివాలయం సమీపంలోని ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో సుమారు 200 మీటర్ల దూరం నుంచి నిమ్మకాయలు కోస్తూ పసుపు కుంకుమ చల్లుతూ బుక్కాగులాలతో ప్రత్యేక పూజలు చేసి సదరు ప్రాంతానికి చేరుకొని సుమారు 8 ఫీట్ల లోతు గొయ్యి తీసి క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

16 నుంచి జిల్లాస్థాయి సంబురాలు

కాశీబుగ్గ, డిసెంబర్ 13: సీఎం కప్–2024 క్రీడోత్సవాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి ఓసిటీ స్టేడియం, చింతల్ గ్రౌండ్స్, సీకేఎం మైదానంలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో సత్యవాణి తెలిపారు. క్రీడాకారులు తప్పకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, స్థానికత, వయస్సు పరిగణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్, యోగా పోటీల్లో మండలస్థాయి నుంచి వచ్చే క్రీడాకారులకు మాత్ర